# ‘కనుపించిన కన్నీళ్లు’

—కాసర మాధవరెడ్డి

పందిరి పచ్చటి తోరణాలతో కళ కళ లాడుతూ వుంది. బంధువులంతా ఎవరి హడావుడిలో వారు వున్నారు పెండ్లి పెద్దలతో సందడిగా వుంది. పంక్తి భోజనాల పిదప లగ్న ప్రయత్నాలు చేస్తున్నారు. చక్కటి పల్లెటూరి మేళం బంధువులకు, గ్రామ ప్రజలకు మంచి వినోదానిస్తుంది. అది రామచంద్రాపురమనే చిన్న పల్లెటూరు ఆ గ్రామములో "పరంధామయ్య" గారే పెద్ద కాపు, అందుకని చాలా హంగామా చేస్తున్నారు. పాపం! వారికి ఒక్కడే కొడుకు, నలుగురు కూతుళ్ళు, అందులో పెద్ద కూతురు "శారద" వివాహం ఈ రోజు శారద చాలా అందమైనది, ఈ సంవత్సరమే మెట్రిక్యులేషన్ పరీక్షకట్టింది. వారిది మంచి సంప్రదాయంగల కుటుంబమని చాలా మంది చెప్పుకుంటారు, పరంధామయ్యగారు వరుడికోసం వెదికి, వెదికి చివరకు B. A. చదివి, టీచర్ చేయుచున్న వానికి, పది వేల రూపాయలు కట్నం సమర్పించి, శారదనిచ్చి పెండ్లి చేయాలని, లగ్నం నిశ్చయించుకున్నారు ఆ సాయింత్రమే పెండ్లి.

వివాహ మండపం బంధువులతో నిండివుంది వరుడుని తీసుకువచ్చి, పెండ్లి పీటలమీద కూర్చోబెట్టారు. వధూ, వరులు సిగ్గుతో కూర్చొని వున్నారు, వివాహ మంత్రాలు జరుగుచున్నవి. పెండ్లి కొడుకు తండ్రి రామయ్యగారు, పరంధామయ్యని బయటికి పిలిచాడు. ఇరువురు కట్నం గురించి సంభాషించుకుంటున్నారు. కాని పరంధామయ్యగారికి అనుకున్న కట్నం మొత్తం దొరకలేదు. అందుకని రామయ్యగారితో "నేను రెండు నెలల్లో మిగిలిన ఐదు వేల రూపాయలు సర్దుతాను. ఎక్కడయినా డబ్బు దొరుకుతుందని చాలా ప్రయత్నాలు చేశాను, కానీ ఎచ్చట దొరకలేదు. ఖచ్చితంగా డబ్బు సర్దుతానన్న షావుకారు, తీరా ఈ ఉదయమే వీలుపడదని చెప్పారు. వారు ముందుగా వీలుపడదని చెప్పినా, మరేదయినా బాధపడేవాడిని మరోలా నన్ను భావించకండి మీకు ఇవ్వవలసిన డబ్బు రెండు నెలల్లోగానే అందజేస్తాను" అని నెమ్మదిగా అన్నారు. పరంధామయ్యగారి కంఠంలో గాంభీర్యం లేదు పెద్ద తప్పు చేసిన మనిషివలె ఆయన ముందు వణకసాగాడు. అది ఆయన తప్పు కాదు. ఈ రోజుల్లో ప్రతి ఆడపిల్ల తండ్రిపడే బాధే కాని రామయ్యగారు ఒప్పుకోలేదు. "నేను కట్నం డబ్బు మొత్తం ముందే ఇవ్వాలని లగ్నంరోజునే చెప్పాను, అలా వీలుకాకపోతే కుదరదని కూడా చెప్పాను. ఆ రోజు తప్పక ఇస్తామని ఇప్పుడు ఏవో చెబితే సరిపోతుందా? నాకు కట్నం మొత్తం ఇప్పుడు ఇవ్వవలసిందే లేకపోతే ఈ పెండ్లి జరుగదు." అని పెద్దగా రామయ్యగారు అరవటం మొదలుపెట్టాడు. ఆ కేకలతో బంధువులలో కలవరం బయలుదేరింది కొంతమంది పెద్దలు వీరి దగ్గరకు రానే వచ్చారు. అంతావిని, వారు రామయ్యగారికి సర్ది చెప్పబోయారు కానీ ప్రయోజనం కనిపించలేదు. హృదయం విశాలంచేసి, ఆలోచించేవారి ఆత్మలలోని, ఆ వేదన అర్థమవుతుంది ఎదుటివారి భావను లెక్కింపక తమ స్వార్థంతో చిందులాడేవారికి, విచక్షణా జ్ఞానం వుండదు. ఎంతమంది చెప్పినా రామయ్యగారు ఒప్పుకోలేదు. గబగబా పెండ్లి వేదికదగ్గరకు వెళ్ళి, పీటలమీద వున్న కుమారరత్నం కోటేశ్వరరావుతో" ఇంకా అలాదే వురించుకొని కూర్చున్నావే. కట్నం, కానుకలు లేవట ఈ సంబంధం కాకపోతే మరియొకటి ఇక లేచిరా" అంటూ కోపంగా రామయ్యగారు అన్నారు. కాని కొంచెం ఇంగిత జ్ఞానంగల కోటేశ్వరరావు లేవలేకపోయాడు. కాని మగల రామయ్యగారు గద్దించారు. చేసేదిలేక పెండ్లికుమారుడు లేవపోయాడు, శారదకు ఇదంతా అయోమయంగా తోచింది. తన జీవితం నందనవనంగా మారుతుందని కలలుగన్న, కలలన్నీ కరిగిపోయాయి, ఈ పరిస్థితిలో తన పెండ్లి ఆగిపోయినట్లయితే, మగల ఎవరు చేసుకుంటాడు. ఒకసారి పీటలమీద పెండ్లి ఆగిపోతే దానికి ఎన్నో కారణాలు తీస్తారు. సంఘంలో నిజంగా ఆమెకు విలువవుండదు స్త్రీ జీవితం అటువంటిది. అన్నింటికి ఆమెదే తప్పని లోకులు భావించుతారు చివరకు ధైర్యంగా శారద. లేవపోయిన పెండ్లికొడుకు చేతులు పుచ్చుకొని" ఏమండీ! కట్నం ఇవ్వలేదని పెండ్లిని ఆపుచెయటం అంతమంచిపని కాదు, మీరు చదువుకున్నవారు. పెద్దలు కోపంతో ఏదో

[తరువాయి 12వ పుట]

## 'కనుపించిన కన్నీళ్లు'

[4వ పుట నుండి]

అంటారు, అంతమాత్రంచేత ముందు వెనుకలు ఆలోచించకుండా లేచి వెళ్ళటం ఉత్తమంకాదు. మీ కట్నం అదురాలా చెల్లించగలను. ఒకసారి నిశ్చయించిన పెండ్లిచెడిపోతే, నాజీవితంలో ఎన్నో బాధలు అనుభవించవలసి వుంటుంది. ఒక అబలగా మిమ్ము ప్రార్థించుతున్నాను నా కోరిక కాదనకండి మీరు లేచి వెళ్ళకండి" అని దీనంగా వేడింది. ఆమె ముఖమంతా కన్నీటితో తడిసిపోయింది. కళ్ళలో కాంతి నశించింది అయినా ఒకరి బాధకు అర్థం చేసుకొనే రోజులు కావుగా! కోటేశ్వరరావు లేచి వెళ్ళిపోయాడు శారద పెండ్లికొడుకు వారిని బ్రతిమిలాడుతున్న తండ్రితో" నాన్నా! నేను ఈ పెండ్లి చేసుకోను. డబ్బులో జీవించే పిరికి మా నాభిమానాలు లేవు ఇటువంటి పశుప్రాయుల్ని వివాహం చేసుకోను" అని చెప్పి లోనికి వెళ్ళిపోయింది పచ్చటి పెండ్లితోరణం, పెండ్లి కాకుండానే ఎండిపోయి, రాలిపోయింది,

x x x

ఆ నాడు హైస్కూలుకు D.E.O. గారు వస్తారని, విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా హడావుడిగా వున్నారు. అందులో ఆ జిల్లాకు D.E.O. గారు క్రొత్తగా వచ్చారు. ప్రప్రథంగా ఈ స్కూలుకే వస్తున్నారు గాబట్టి, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేశారు. D. E. O. గారి రాకకోసం అంతా ఎదురుచూస్తున్నారు ఇంతలో స్కూలు ఆవరణలోనికి కారు రానేవచ్చింది. అందులోనుంచి ఒక స్త్రీ హుందాగా దిగింది. హెడ్ మాస్టర్ ఎదురువెళ్ళి, స్వాగతంపలికాడు. కాని ఆయన ముఖంలో క్రొత్త క్రొత్త చిహ్నాలు ఏర్పడినవి D. E. O. ను చూడగానే ఆయనకు భయం పుట్టసాగింది. ఆమె సరాసరివచ్చి ఆఫీసులో కూర్చుంది, ఆమెను చూచుసరికి హెడ్ మాస్టర్ కోటేశ్వరరావుకు పది సంవత్సరములనాటి తన పెండ్లి గుర్తుకు వచ్చింది. ఆనాడు పెండ్లి పీటల మీద వదిలివెళ్ళిన శారద, ఈనాడు తనమీద అధికారిగావచ్చింది, కోటేశ్వరరావుకు ఆనాడు ఆమె కార్చిన కన్నీళ్ళు కనుపించాయి D.E.O. శారద హెడ్ మాస్టర్ ముఖకవళికలు గమనించి" కోటేశ్వరరావుగారూ! నన్ను గుర్తుపట్టేవుంటారు నేను ఏవిధంగా ఈ హోదాలో వచ్చానని ఆశ్చర్యపడుతున్నారుగదూ! మీకు ఆనాడు ఇస్తానన్న కట్నంతో, నేను కష్టపడి చదివి, ఈ హోదాను పొందగలిగాను కలెక్టరు రాజారావుగారే నా భర్త మనుషులలోని మమతలు చూడాలి గాని, మాయతో కూడిన డబ్బుకు విలువనివ్వకూడదు "అంటూ చిరునగవుతో అంది, అయినా కోటేశ్వరరావు ఏమీ మాట్లాడక, సిగ్గుతో తలవంచుకున్నాడు. ఆ రాత్రి కోటేశ్వరరావు ఆహ్వానంపై శారద వారింటికి వెళ్ళింది, కోటేశ్వరరావు తన ముగ్గురు ఆడపిల్లలను ముందుగా పరిచయంచేశాడు అతని భార్య కేన్సర్ వ్యాధితో చనిపోయిందని శారదకు తర్వాత తెలిసింది. కాలం మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పుతుంది. మానవ జీవితంలో ముందు జరిగేవి తెలియవుగా అందుకని అందరినీ మెప్పించే మేలు జీవితాన్ని గడపాలి. అధికారిగా వచ్చిన శారద, తన విచారాన్ని వ్యక్తంచేసి, వెనుదిరిగింది. ★


నెర్విటాల్

ఆయుర్వేద రసాయన యోగము.

బలమును, రక్తవృద్ధిని కలిగించును జీర్ణశక్తిని పెంపొందించును

220 మి.లి. సీసా రు. 6-75

ఆయుర్వేదములో రక్తపోటు గుండెపడ, ధాతునష్టము మొదలగువాటికి మంచి ఔషధములు గలవు. వివరములు తెలిపినవారికి సలహాలు ఇవ్వగలము.

ఇండియన్ మెడిసన్ హౌస్

విజయవాడ-2



మంచివార్త

హోమియోపతి, ప్రకృతివైద్యముల వల్లసాధ్యముకాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు కాయకల్పచికిత్స చేయబడును. ఈచికిత్సవల్ల దేహము లోని వ్యాధులు తొలగిపోవుటయే గాక నూతన యవ్వనము కలుగును లావుపాటివారు సన్నగను, బలహీనులు బలవంతులుగాను చేయబడుదురు వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను

శ్రీ యోగాశ్రమము

పెదవాల్తేరు పోష్టు;

విశాఖపట్నం-3